కథ

# తెలుగుతల్లి

అరిగే రామారావు

టీవీకి అతుక్కుపోయిన కళ్యాణి శివాలయానికెళ్లిన తండ్రి తిరిగి వచ్చింది కూడా గమనించలేదు.

భర్త రావటం చూచిన అన్నపూర్ణమ్మ వంటింట్లోంచి మంచినీళ్ల గ్లాసుతో హాల్లోకి వచ్చింది. ఫ్యాన్ వేసి, మంచినీళ్ల గ్లాసు పతంజలి శాస్త్రిగారి చేతి కందించింది.

''కళ్యాణీ, నాన్నగారు బయట్నుంచి వస్తే మంచినీళ్లు యిచ్చే పన్లేదా? ఎంతసేపూ ఆ టీవీ ముందే కూర్చుంటావా?''

తల్లిమాట కూడా ఆ పిల్ల చెవికెక్కినట్లు లేదు. టీవీలో లీనమై పోయింది.

''ఏం పిల్లో, ఏంటో?''

''పోనీవోయ్ చిన్న పిల్ల!''

ఒక్కగాని ఒక్క కూతురని ఆయనకు కళ్యాణి అంటే మహాప్రేమ.


వుండివుండీ కళ్యాణి, ''అమ్మా, శంకరన్నయ్యే! నాన్నగారూ, మన శంకరన్నయ్య టీ.వీలో కనిపించాడు. చూడండి చూడండీ!'' ఎక్సయిటింగ్‌గా ఉంది.

''అన్నయ్య టీవీలో కనిపించటమేమిటే తల్లీ!'' అంటూ వాళ్లిద్దరు కూడా టీవీకి కళ్లప్పగించారు...

సత్యం కంప్యూటర్స్ కంపెనీ కుప్పకూలింది.

ఐటీ రంగానికి రారాజు రామలింగరాజు తన 'గుట్టు' విప్పాడు. తన 'సత్యం' కంపెనీ 'అబద్ధాల పుట్ట'ని తేల్చి చెప్పాడు. ఏడు వేల కోట్ల విలువ చేసే ఐటీ కిరీటాన్ని తీసి ప్రక్కన పెట్టాడు. మనందరం ఎక్కించిన రత్న (షేర్ల) ఖచిత సింహాసనం మీద నుంచి క్రిందకు దిగాడు.

చెప్పన్ని దేశాల్లో తను ఎగరేసిన 'సత్యం' పతాకాన్ని ఒకేసారి దింపేశాడు. మదుపుదారులను 'ముంచటమే' కాదు. ప్రపంచ దేశాలను సహితం దిగ్భ్రాంతిలో ముంచేశాడు. షేర్ మార్కెట్టును కుదిపేశాడు.



'సత్యం' షేర్లు కుప్పకూలి మట్టి కరిచాయి. దగా బడ్డ మదుపుదారులు రోడ్డున పడ్డారు.

అందులో వాళ్లబ్బాయి భవానీశంకర్ కూడా వున్నాడు. అతన్తోపాటు రిటైర్డ్ సీనియర్ సిటిజన్స్, మధ్య తరగతి మహిళలు, సగటు గృహిణులు, ఉద్యోగస్థులు, యువకులూ, షేర్‌బ్రోకర్లూ, చిన్న చిన్న వ్యాపారుస్థులు కూడా వున్నారు.

టీవీ ఛానల్స్ మైకులు వాళ్లందర్నీ చుట్టిముట్టేశాయి. ఒక ముసలాయన, "రిటైరయితే వచ్చిన డబ్బంతా ఈ సత్యం షేర్లలో పెట్టాను. ఈ రామలింగరాజు ఇట్టా జనాన్ని ముంచేశాడు. ఈ వయస్సులో నా గతేం కావాలి?" అని వాపోతున్నాడు.

"గవర్నమెంటు సర్వీసులో వున్న నా భర్త ఏక్సిడెంట్‌లో అకస్మాత్తుగా మరణించాడు. ఆయనకు వచ్చిన డబ్బంతా ఎవరో చెబితే ఈ కంపెనీ షేరుల్లో పెట్టాను. నాకు ముగ్గురు చిన్న పిల్లలు. ఇప్పుడు వాళ్ల గతేం కావాలి? నా బ్రతుకేం కావాలి?" ఒక వితంతువు హృదయ విదారకంగా విలపిస్తోంది.

"మా అమ్మాయి పెళ్లికని దాచుకున్న డబ్బంతా ఈ కంపెనీ షేరుల్లో పెట్టాను. ఈ రామలింగరాజు అందర్నీ మోసం చేశారు. వున్నదంతా వూడ్చుకు పోయింది" ఒక మధ్య తరగతి గృహిణి మొరపెట్టుకుంటుంది.

మైక్ భవానీశంకర్ ముందుకెళ్లింది. "పోయిన నెలలో నాగార్జున కంపెనీ, నెల తిరక్కుండానే ఈ సత్యం కంప్యూటర్స్. ఈ రెండు కంపెనీలల్లో ఇన్వెస్ట్ చేసిన నా డబ్బు అయిదు లక్షలూ 'హుష్ కాకి' అయింది. వుయ్ ఆర్ ఆల్ ఛీటెడ్ బై దెమ్..."

ఆవేశంగా ఆవేదనగా చెబుతున్నాడు.

.... ముగ్గురికి ముగ్గురూ మ్రాన్పడి పోయారు. కల్లోలిత మనస్కులయి పోయారు. ఎవ్వరికీ నోట మాట రావటం లేదు. ముంచుకొస్తోన్న దుఃఖాన్ని ఆపుకోవటానికి విఫల ప్రయత్నం చేస్తున్నారు.

ఎవ్వరికీ ఆ టీవీ చూడాలనిపించటం లేదు. కళ్యాణి స్విచ్ ఆఫ్ చేసింది. ఆ గదిలో భయంకరమైన నిశ్శబ్దం ఆవరించింది.

నీరసంగా కుర్చీలో కూలబడ్డ తండ్రినీ, గోడకు జారిగిలబడిన తల్లినీ కళ్యాణి బిక్కు బిక్కుమంటూ చూస్తోంది...

ముసలి వాళ్లిద్దరూ గతాన్ని తలుచుకుంటూ మౌనంగా దుఃఖిస్తున్నారు... సంవత్సరం క్రితం జరిగిన సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు.....

అవి సంక్రాంతి పండుగ రోజులు. వూరూ వాడా పండుగ సంబరాలతో సందడి సందడిగా వుంది.

పంతజలి శాస్త్రి గారింట్లోనూ పండుగ ఆనందం. కౌలు డబ్బులు చేతికి వచ్చాయి. కౌలు ధాన్యంతో నైరుతి దిశలో వున్న చుట్టిల్లు నిండుగా వుంది.

వాస్తు శాస్త్ర రీత్యా నైరుతి నీచస్థానం, రాక్షస స్థానం. కానీ శాస్త్రిగారికి మాత్రం అది దేవతా స్థానం ఆ చుట్టిల్లు కన్న తల్లి వడి, తాత ముత్తాతల నుంచీ వస్తున్న నేల తల్లి కడుపు పంటతో ఈ యింటికి కలిమిగా, బలిమిగా రక్షగా వుంటుంది.

ఈ ఏటి ఈ యింటి పండుగకు నిండుదనంగా హైదరాబాదులో వుంటున్న కొడుకూ కోడలూ వాళ్ల పిల్లలూ పండుగకు రెండు రోజులు ముందే వచ్చారు.

ఆ పిల్లలతో, వాళ్ల ఆటపాటలతో కళ్యాణి ఆనందమే ఆనందం. అన్నపూర్ణమ్మకు చేతినిండా పని. వంటింట్లో పండుగ పిండివంటలు చేస్తోంది. కోడలు భవానీ తనకు సాయం చేస్తూ హైదరాబాద్ కబుర్లు చెబుతూంది.

కొడుకు భవానీశంకర్ హాల్లో తండ్రితో యమ గ్రేట్‌గా వెలిగిపోతున్న గ్రేటర్ హైదరాబాదు గురించి చెబుతున్నాడు... హైటెక్ సిటీ ఐటీ కంపెనీలతో అదొక ఇంద్రలోకం లాగా వుంటుంది. ఈ కంపెనీ వాళ్ల జీతాలు వేలల్లో, లక్షల్లో వుంటాయి.

కంపెనీలనే చెట్లకు షేర్ల రూపంలో డబ్బులు కాయలు కాయలుగా కాస్తున్నాయి. కోసుకున్న వారికి కోసుకున్నన్ని! కాల్‌సెంటర్లు కళకళలాడుతున్నాయి.

రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో, ఫైనాన్స్ కంపెనీలల్లో మదుపుదారులు పెట్టిన మదుపు ధనం మూడు పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లుతూంది.

ఈ మహాభాగ్య నగరం మదుపుదారులకు ధన కొటారం! ఇక్కడ రూపాయి నాటితే వెయ్యి రూపాయలుగా డబ్బు పంట పండుతుంది. సంవత్సరం తిర్గేసరికి సామాన్యులు లక్షాధికారులు, లక్షాధికారులు కోటీశ్వరులైపోతున్నారు.

...." నాన్నగారూ! మన పొలం అమ్మేసి, ఆ వచ్చిన డబ్బు హైదరాబాదులో కంపెనీ షేర్లలో పెట్టినా, ఫైనాన్స్ కంపెనీలల్లో పెట్టినా సంవత్సరం తిర్గేసరికి పదిరెట్లు అవుతుంది".

వంటింట్లో కోడలు కూడా అత్తగారితో ఇదే మాట

# అన్నిటా ప్రసిద్ధి అంబటి సుబ్బన్న ఆయిల్స్







తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట ప్రధాన కేంద్రంగా నువ్వుల నూనె తయారీలో సుమారు వందేళ్ల అనుభవం గల అంబటి సుబ్బన్న అండ్ కో ఆయిల్ సంస్థ ఎంతో ప్రసిద్ధి చెందింది. నువ్వుల నూనెలో ఓలిక్ అమ్లం 35శాతం, లినోలిక్ అమ్లం 48.4 శాతం ఉన్నందున ఈ నూనె ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు. మరే ఇతర నూనెల్లో లేని సిసామిన్, సిసమోలిన్ అనే రసాయనాలు నువ్వుల నూనెలో ఉండటంతో సామర్లకోట అంబటి సుబ్బన్న ఆయిల్‌కు అంత విశిష్టత లభించింది. రంగు, రుచి మారకుండా స్వచ్ఛత ఉన్నందువలనే పురాతన కాలం నుంచి ఆవకాయ పచ్చళ్లలో నువ్వుల నూనెను వినియోగిస్తున్నారు. పోషకాలు, ఔషధ గుణాలు కలిగి ఉండటంతో ఈ నూనెతో తయారుచేసే పిండి వంటకాలు నాణ్యమైనవిగా ఉంటాయి. నువ్వుల నూనె రక్తంలోని కొలెస్ట్రాల్‌ను అదుపు చేస్తుంది. న్యూఢిల్లీలోని యూనివర్శిటీస్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ శాస్త్రవేత్తలు సైతం నువ్వులనూనె శ్రేష్ఠమైనదిగా సర్టిఫై చేశారు. నువ్వుల నూనె బేబీ మసాజ్ ఆయిల్‌గా ఉత్తమమైనదని న్యూఢిల్లీలో చీఫ్ పెడియాట్రిషియన్ డాక్టర్ కైలాస్ అగర్వాల్ చెప్పారు.

అగ్‌మార్క్ ముద్ర నూనెల నాణ్యతను తెలియజేస్తుంది. ఏఎస్ బ్రాండ్ పప్పునూనె, మేన్షన్ బ్రాండ్ నువ్వుల నూనెకు ఈ ముద్ర ఉంది.

1910సంవత్సరంలో అంబటి సుబ్బన్న అనే వ్యక్తి నువ్వులనూనె తయారీని ఒక కుటీర పరిశ్రమగా స్థాపించారు. తదనంతరం ఆయన మేనల్లుడు సింగవరపు సత్యనారాయణ నేతృత్వంలో 1934నుంచి 1994వరకూ పలు విధాలుగా ఈ పరిశ్రమను ఆధునికీకరించారు. ఇక్కడ తయారైన నువ్వులనూనె వివిధ సైజుల ప్యాకెట్లలోనూ, డబ్బాలలోను దేశ నలుమూలలకు ఎగుమతులు అవుతున్నాయి.

(ఆన్‌లైన్-సామర్లకోట)

అంది. భాష వేరయినా భావం ఒకటే!

హాల్లోని నాన్నగారికీ, వంటింట్లోని అత్తగారికీ ఈ మాట నెత్తిన పిడుగుపాటే అయింది.

ఎక్కడ్నించో ఎక్కడికి లాగారు!

"కాదురా భవానీ, ఇది మా తాత ముత్తాతలు దగ్గర్నుంచీ వస్తోన్న పొలంరా బాబు! ఇన్ని తిండి గింజలు వస్తున్నాయి; నాల్గు డబ్బులు చేతుల్లో ఆడుతున్నాయి...."

"కాదమ్మా భవానీ, మాకీ వయస్సులో ఇదే కదమ్మా ఆధారం..."

"మనం ఇంకాహేపీగా దర్జాగా బ్రతకవచ్చు – నాన్నగారూ! ఎక్కడ వేసిన కంబళి అక్కడే వున్నట్లు ఇంకెంత కాలం నాన్నగారూ, ఈ పంచెలు గావం చాలు పంచాంగాలూ! మనం కూడా సుసంపన్న శ్రేణికి ఎదగాలి; సిరిగిరులకు ఎగబ్రాకాలి!"

"పెళ్లి కెదిగిన ఆడపిల్ల ఒకటి వుంది కదమ్మా! దాన్ని ఒక అయ్య చేతిలో పెట్టాలి కదమ్మా భవానీ!"

"కళ్యాణి సంగతి మాకు వదిలెయ్యండత్తయ్యగారూ! సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కిచ్చి పెళ్లి చేసి, మా ఆడబిడ్డను ఎంచక్కా అమెరికాకు పంపించే బాధ్యత మాది!"

"చెల్లాయి గురించి మీరు నాకు చెప్పాలా నాన్నగారు? ఇహ నుంచి మీ బరువు బాధ్యతలన్నీ నావే!"

వీళ్ల పేర్లు కలవటమే కాదు? వీళ్లది ఒకటే మాట, ఒకటే బాట! ఇద్దరూ కూడ బలుక్కొని వచ్చినట్లున్నారు.

వీళ్లు తమతో పండగ గడపటానికి వచ్చినట్లు లేదు... వాళ్ల పబ్బం గడుపుకోవటానికి వచ్చినట్టున్నారు!

... తాము మెత్తబడక పోయే సరికి నిష్ఠూరాలూ, నిందలూ, సాధింపులూ ఎక్కువయ్యాయి..

మేం ఎన్నాళ్లని అద్దెకొంపల్లో పడి చావాలి. మాకూ కొంపాగోడూ వుండొద్దా? అందరిలాగా మేం బాగుపడొద్దా? సుఖంగా వుండొద్దా? మాకూ పిల్లలున్నారు. వాళ్ల మంచి చెడ్డలు చూచుకోవద్దా? పై చదువులకు విదేశాలకు పంపించుకోవద్దా?

ఎదుగూ బొదుగూ లేని ఈ పొలం పెట్టుకొని ఏం బావుకుంటాం? ఎన్నాళ్లీ 'బ్రాహ్మణ వ్యవసాయం'? ఇలా ఎత్తి పొడుపులూ, కత్తికోతలూ!

ఆ యిల్లు పండగ యిల్లు లాగా లేదు. ఆనందోత్సాహాలు వెల్లివిరిసిన పాలవెల్లి లాగా లేదు. నిప్పుల

**"ఒకటి కాదు రెండు కాదు – మొత్తం అయిదు లక్షలు. అంతా సర్వనాశనమై పోయింది. ఆ రోజు పాపం మీరూ ఎంతగానో చెప్పారు. విన్నాడా? ఇట్టా మమ్మల్ని నట్టేట ముంచాడు. ముసలోళ్లం ఏదో చస్తాం. కానీ పెళ్లికావల్సిన ఈ పిల్ల. దీని గతేం కావాలి..." అన్నపూర్ణమ్మ పమిట చెంగు నోటికడ్డు పెట్టుకొని వస్తోన్న ఏడ్పును ఆపుకుంటూంది. ఇంతలో శివాలయం పూజారి గోవిందయ్య కూడా వచ్చాడు. "బజార్లో ఎవరో అనుకుంటుంటే విన్నాను. మన భవానీ ఇంత తెలివి తక్కువ పన్జేశాడేంటీ పంతులుగారూ!" జాలిగా అన్నాడు.**

కుంపటిలాగా అయింది, లోపల్లోపల కాలుతూ వున్న గడ్డివాములాగా వుంది.

ఊరి పెద్దల ద్వారా రాయబారాలూ, పూర్లల్లో వున్న బంధువుల చేత హితోపదేశాలు చేయించారు.

పొరుగింటి రామయ్యనాయుడూ, వెనుకవీధి సుబ్బయ్య చౌదరీ, "పోనీయ్యండి పంతులుగారూ! వాళ్ల మాట ప్రకారమే చెయ్యండి! మన రోజులు పోయాయి. పిల్లల రోజులు వచ్చాయి. ఎంత సేపు వాళ్ల మాట నెగ్గించుకోటానికే చూస్తారు. ఈ వయస్సులో వాళ్లను కాదని మనం నెగ్గుకు రాగలమా?" అని సలహా యిచ్చారు.

భార్యను లోపలికి పిలిచి, "మరేం చేద్దాం అన్నపూర్ణా!" అని అడిగారు.

ఆమెకు దుఃఖం ఆగలేదు. "మన కర్మకి ఏం రాసి పెట్టి వుందో అదే జరుగుతుంది. వాళ్లు అడిగిందే కానీయ్యండి!" అంది నిస్సహాయంగా.

... ఆ రోజు అలా జరిగింది. అయిన కాడికి అమ్మేసి, వచ్చిన కాడికి రొఖ్ఖం మూటకట్టుకొని హైదరాబాద్ వెళ్లిపోయారు.

...ఇదిగో ఈ రోజు ఇలా అయింది. వాడు రోడ్డున పడి, తమని రోడ్డున పడేశాడు; దిక్కులేని వారిని చేశాడు.

ఇంతలో ఎవరో వస్తోన్నట్లు వాకిట్లో అలికిడయింది.

పంతులుగార్ని పరామర్శించటానికి ప్రక్కింటి రామయ్యనాయుడూ, వెనుక వీధి సుబ్బయ్య చౌదరీ వచ్చారు.

వీరి కుటుంబాన్ని ఈ స్థితిలో చూచి కొన్ని క్షణాలు గుమ్మంలోనే ఆగిపోయారు.

లోపలికి వచ్చి కూర్చుంటూ, "ఇంతకు ముందే టీవీ చూశాం. మీ అబ్బాయి భవానీశంకర్ ఇలా చేశాడేంటి పంతులుగారు?" నాయుడు అన్నాడు.

"ఇలా అవుతుందని అనుకోలేదు. మాకే బాధగా వుంది. పాపం, మీకెంత బాధగా వుంటుందో కదా!" సుబ్బయ్య చౌదరి సానుభూతి చూపించాడు.


ఆయన, "ప్రారబ్ధం అండీ, అంతా మా ప్రారబ్ధం! వున్నదంతా పోయింది. మాకీ వయస్సులో మిగిలింది ఈ బాధ ఒక్కటే!" అన్నారు.

"ఒకటి కాదు రెండు కాదు – మొత్తం అయిదు లక్షలు. అంతా సర్వనాశనమై పోయింది. ఆ రోజు పాపం మీరూ ఎంతగానో చెప్పారు. విన్నాడా? ఇట్టా మమ్మల్ని నట్టేట ముంచాడు. ముసలోళ్లం ఏదో చస్తాం. కానీ పెళ్లికావల్సిన ఈ పిల్ల. దీని గతేం కావాలి..." అన్నపూర్ణమ్మ పమిట చెంగు నోటికడ్డు పెట్టుకొని వస్తోన్న ఏడ్పును ఆపుకుంటూంది.

ఇంతలో శివాలయం పూజారి గోవిందయ్య కూడా వచ్చాడు. "బజార్లో ఎవరో అనుకుంటుంటే విన్నాను. మన భవానీ ఇంత తెలివి తక్కువ పన్జేశాడేంటీ పంతులుగారూ!" జాలిగా అన్నాడు.

"తెలివి తక్కువ కాదు. అతి తెలివి. ఈ కాలం పిల్లలు ఎవరు చెప్పినా వినే పరిస్థితిలో లేరు. వాళ్లకు తోచింది చేయటమే!" సుబ్బయ్య చౌదరి అన్నాడు.

రామయ్యనాయుడు " ఎవరోదాక ఎందుకు? మా వెధవ ఏం చేశాడు? అన్నవరంలో వున్న మామిడితోట అమ్మిన డబ్బు రెండు లక్షలు యింట్లో వుంటే, అవి తీసికెళ్లి ఆ కొసరాజు కృషీ బ్యాంక్‌లో డిపాజిట్ చేశాడు. వాడు మంది సొమ్మంతా దిగమింగి జెండా పీకేసి, దుబాయ్ చెక్కేశాడు. అప్పుడు నేనేం చేశా.



నెత్తిన గుడ్డేసుకున్నా!'' అన్నాడు.

''ఒక్క కృషీ బ్యాంకేనా, చార్మినార్ బ్యాంక్, వాసవీ బ్యాంక్, ప్రుడెన్షియల్ బ్యాంక్ ఇట్లా ఎన్ని బ్యాంకులు దివాళ తీయలేదు; జనాన్ని మోసం చేయలేదు. ఆ కొస రాజు దగ్గర్నుంచి ఈ రామలింగరాజు వరకు వీళ్లందరూ జనాల్ని ఘరానాగా మోసం చేస్తోన్నారు?''

''మన వెర్రి జనం మోసపోతున్నారు. వాళ్లు మోసం చేస్తోన్నారు!''

''నాకు తెలియకడుగుతా అస్సలు షేర్లంటే ఏమిటండీ నాయుడుగారు?'' గుడి పూజారి గోవిందయ్య అమాయకంగా అడిగాడు.

''షేర్లంటే ఏంలేదు పూజారిగారూ, వుత్త కాగితం ముక్కలు! మా కంపెనీ ఇన్ని లాభాలు వస్తోన్నాయి. అన్నిలాభాలు వస్తోన్నాయి. ఇన్ని బ్యాంక్ నిల్వలు వున్నాయంటూ ఈ రామలింగరాజు లాగా తప్పుడు లెక్కలు చూపిస్తూ పేపరు ప్రకటనలు చేస్తారు. వాట్ని చూచి మన వెర్రిజనం వేలం వెర్రిగా ఎగబడీ, తెగబడీ మరీ ఈ కాగితం ముక్కల్ని కొంటారు. వీట్ని కొనటానికి మనోళ్లు యిల్లూ వాకిల్లూ, పొలం పుట్రా, నగా నట్రా అమ్ముకుంటారు...'' రామయ్యనాయుడు అన్నాడు.

దానికి చౌదరి అందుకొని ''మనం మన వూళ్లల్లో వున్న మన పొలాలు అమ్ముకుని ఈ కాగితం ముక్కలు కొనుక్కుంటే, మన డబ్బుతో ఈ రామలింగరాజు లాంటోళ్లు బినామీ పేర్లతో దేశంలో ఎక్కడ బడితే అక్కడ వేలకు వేలు ఎకరాల కెకరాలు స్థలాలు కొంటారు? ఆస్థులు సమకూర్చు కుంటారు. చివరికి ఈ 'సత్యం గాడు' లాగా 'పుట్టి' ముంచుతారు..'' అన్నాడు.

''ఈ కాగితం ముక్కల కోసమే కదా. తమ పుత్ర రత్నం మా నోటికాడ ఆదరవు తీసేశారు!' అనుకున్నారు పంతులుగారు.

''... చివరికి దగాబడ్డ మన వెర్రిజనాలు ఈ కాగితం ముక్కల్ను చూచుకుంటూ లబోదిబో మంటారు. నెత్తీ నోరూ బాదుకుంటారు... కొందరయితే ఈ షాక్‌కి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాలబడుతారు...''

ఈ మాట వినేసరికి అన్నపూర్ణమ్మకు గుండెల్లో రాయిపడింది. 'అరి భగవంతుడా! పిల్లాడు ఇలాటి పని ఏం చేయరు కదా!' అనుకుంది. అ కన్నతల్లి మనసు విలవిల్లాడిపోయింది. పాపం ఆమె ఇక అక్కడ కూర్చోలేక పోయింది. మెల్లగా లేచి గదిలోపలికి వెళ్లి మంచం మీద వాలిపోయింది. తల్లితో పాటే కూతురు కూడా వెళ్లిపోయింది.

''జనం సొమ్ము మింగిన దగాకోరులను ప్రభుత్వం మరేం చేయలేదు అంటారా?''

''కంటి తుడుపుగా ఆ ఎంక్వయిరీ, ఈ ఎంక్వయిరీ అంటారు. మనసులోని మర్మం రాబట్టే మిషన్ టెస్టులంటారు. ఆ తర్వాత జనం కూడా మర్చిపోతారు...''

మనస్సులోని మర్మంతో పాటు మనిషిలోని కుళ్లును కూడా బయటికి తోడేసే మిషన్స్ కూడా ఎవరైనా కనిపెట్టితే బాగుండును అనుకున్నారు పంతులుగారు.

గోవిందయ్య, ''మా తాతగారు చెబుతుండేవారు వాళ్ల రోజుల్లో ఎవరైనా ఇలాగే వూరివాళ్ల డబ్బులు దిగమ్రింగి మోసం చేసి తప్పుడు దివాళాలు తీస్తే వాళ్లను మరొక విధంగా శిక్షించే వారంట.

ఆ దగా దివాళకోరు తను ముండ మోసినట్లు కొత్త సైనుగుడ్డ ముసుగేసుకొని గదిలో కూర్చునే వాడంట - వాడిని అప్పుయిచ్చిన వాళ్లందరూ కసి దీరా వాడి మీద కాండ్రించి వుమ్మేసి బండబూతులు తిట్టి బయటికి వచ్చే వారంట'' అన్నాడు.

''మేమూ విన్నాం. అవన్నీ పాతరోజులు! ఇప్పుడు వీళ్లకు జైల్లో పెట్టి రాచమర్యాదలు చేస్తోన్నారు ఇంటికంటే జైలు పదిలం - మరెంతో సుఖం!''

ఆ తర్వాత వాళ్ల సంభాషణ వేదాంత ధోరణిలో సాగింది...

చౌదరి గారు, ''అది కాదు నాయుడు! వీడి దుంప తెగ ఈ రామలింగరాజు ఇరవై గజాల స్థలాన్ని కూడా కొన్నాడంట. పేపర్లో రాశారంట. దాదాపు 1400 ఎకరాలు కొన్నాడంట! పూజారి గారు! మీరు చెప్పండి. అస్సలు మనిషికి ఎంత స్థలం కావాలి?'' అన్నారు.

''అయ్యా, మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. ఏం అనుకోకండి! పాతి పెట్టితే ఆరడుగులు, దహనం చేస్తే అదీ అఖ్ఖర్లేదు! పిడికెడు బూడిదా, మట్టి ముంతల్లోకి నాలుగు అస్థికలు! అదే చివరికి మిగిలేది! దీని కోసం ఈ వెంపర్లాట, ఈ బూటకాలు నాటకాలు!''

రామయ్యనాయుడు, నవ్వుతూ ''గోవిందయ్య గారూ, మీ శివయ్యను మూడో కన్ను తెరిచి ఇలాంటోళ్లందర్నీ దగ్ధం చేయమని చెప్పండి!'' అన్నాడు.

''పాపం పండితే ఆ రోజూ వస్తుంది!''

***

ఆ రాత్రి ఆ యింట్లో ఎవ్వరూ అన్నం ముట్టలేదు.

అన్నపూర్ణమ్మకు కంటి మీదకు కునుకన్న మాట రాలేదు. వచ్చినా అన్నీ పీడకలలు.

తెల్లగా తెల్లవారింది.

ఆమె లేవటమే భర్త మంచం కేసి చూసింది.

'ఆయన ఇంకా నిద్ర లేవలేదు. ఈ పాటికి వాకింగ్‌కి వెళ్లవలసిన మనిషి ఇంకా పడుకున్నారేంటి అబ్బా' అనుకుంది. ఇంతలో కళ్యాణి కూడా వచ్చింది.

ఇద్దరూ ఆయన్ని నిద్ర లేపారు.

ఆయన కంగారు పడుతూ, ''ఏంట్రా? ఏమయిందీ?'' అంటూ లేచి కూర్చున్నారు.

''ఇంకా నిద్రపోతున్నారేంటండీ, లేవండీ! అక్కడ మన భవానీశంకర్ వాళ్లు ఎలా వున్నారో ఏంటో! పిచ్చి తండ్రి, ఈ దెబ్బకు తట్టుకున్నాడో లేదో? ఈ బాధలో వాడేదయినా చేసుకుంటాడో ఏమో! వాడు అసలుకే అర్భకుడు! వెధవ డబ్బు పోతే పోయింది. వాళ్లు సుఖంగా వుంటే చాలు. ఇలాంటప్పుడే మనం వాళ్లకి అండగా నిలబడాలి. ఈ రోజు హైదరాబాదుకు బస్సు టిక్కట్లు రిజర్వు చేయించండి. ఆ చేత్తోనే బియ్యం మర కేయించండి. అబ్బాయి వాళ్లకు తీసుకెళ్లదాం. వాళ్లు ఏం యిబ్బంది పడుతున్నారో ఏంటో?'' ఇలా నాన్‌స్టాప్‌గా మాటాడింది.

తల్లికి వంతగా కూతురు–

''నా నగలు కూడా అమ్మేసి ఆ డబ్బు మన శంకరన్నయ్య వాళ్ల కిద్దాం నాన్నగారూ! అన్నయ్య వాళ్లు బాగుంటే నాకంతే చాలు!'' అంది

విస్తుబోవటం ఆయన వంతు అయింది.

ఇలాంటి పిచ్చి తల్లులు వుండబట్టే ఈ కొడుకులు ఇలా వేషాలు వేస్తున్నారు!

'తెలుగు తల్లి' ఇంకా కళ్లు ఎర్రజేయక పోబట్టే 'ఈ కొడుకులు' ఇట్టా పెట్రేగి పోతున్నారు!!

★

**చిరునామా:**
**అరిగే రామారావు**
**ఇంటి నెం. 1-18-55/7,**
**ఎం.ఇ.ఎస్. కాలనీ, వెంకటాపురం,**
**తిరుమలగిరి పోస్టు,**
**సికింద్రాబాద్ - 500 015**

